# అపర భగీరథుడు అప్పారావు



కోదాడ రూరల్ నవంబర్ 7(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన దొంతగాని అప్పారావు సామాజిక సేవలో తన సత్తా చాటుతున్నారు. 20వేల రూపాయలు ఖర్చు చేసి గ్రామంలో వీధి వీధిన అంధకారం ప్రారదోలాలనే సంకల్పంతో స్వచ్ఛందంగా వీధిలైట్లను రిపేరు చేయించి నేడు స్తంభాలకు లైట్లు ఫిట్ చేయించే కార్యక్రమాన్ని చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రామంలో విష జ్వరాల ప్రబలి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి జ్వరాలతో ప్రజలు బాధపడటం చూసి 70 వేల రూపాయలు ఖర్చు చేసి దోమల మందు పిచికారి చేయించాడు. ఇలా తనకు ఏ విషయం తెలిసినా గ్రామ అభివృద్ధిలో తన వంతు మాత్ర పోషిస్తాను అంటున్న అప్పారావుకు అందరూ జై జైలు పలుకుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు గాయాలు



కొనపాక,నవంబర్07(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని సిరసనగండ్ల గ్రామానికి చెందిన సముద్రాల ఆంజనేయులు వయస్సు 40సంవత్సరాలు, అతని భార్య సముద్రాల రేణుక వయస్సు 36ఇద్దరు విశ్వనాథపల్లి వెళ్లి తిరిగి సాయంత్రం బైక్ పైన ఇంటికి వెళ్తున్న క్రమం లో కొండపాక శివారు లో ఉన్న వేద ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలోకి రాగానే లారీ వీరి బైక్ ను బలంగా డీకొట్టడంతో రోడ్డు పైనపడిన రేణుక కు తీవ్ర గాయాలు కాగా అనజనేయులుకు స్వల్ప గాయాలు అయ్యాయనీ తెలిసింది. ఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక "108"సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిన వారిని అంబులెన్సు లోకి తరలించి ప్రాథమిక చికిత్స అందిస్తు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు.

# వానరానికి విశ్వ హిందూ పరిషత్,భజరంగ్ దళ్ అంత్యక్రియలు



ధర్మపురి,నవంబర్07(వుదయం విలేఖరి):రోడ్డు ప్రమాదంలో గాయపడిన వానరానికి చికిత్స అందించి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటారు ధర్మపురి విశ్వ హిందూ పరిషత్,భజరంగ్ దళ్ సభ్యులు.గురువారం ధర్మపురి రహదారి పై బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం డీ కొని వానరం తీవ్రంగా గాయపడగా చికిత్స అందజేసినా వానరం మృతి చెందడంతో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ ఘటన పై పట్టణ ప్రజలు భజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ సభ్యులను అభినందించారు.

# వట్టిపల్లి ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక దృష్టి





అందోల్ ,సంగారెడ్డి జిల్లా ,నవంబర్07(వుదయం ప్రతినిధి): వ ట్ పల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మార్కెట్ యార్డులో నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ లో చైర్మన్ కొప్పుల లక్ష్మి, వైస్ చైర్మన్ ల తో పాటు18 డైరెక్టర్లు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు .అనంతరం మంత్రి వారికి ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ పాలకవర్గం మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎత్తయిన ఉందన్నారు.ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి పనులే వీటికి అగుపిస్తున్నాయని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఈ మార్కెట్ యార్డ్ కు ఏర్పాటు 11 కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడేలా కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే అందోల్ నియోజకవర్గం ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ కళాశాలలు, ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం 165 ఎకరాలలో 460 కోట్లతో జేఎన్టీయూ కళాశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఉపయోగపడేలా చేశామని అన్నారు. అందోల్ నియోజకవర్గంలోని విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నర్సింగ్ కళాశాల నిర్మాణం కోసం 50 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులకు 42 లక్షల విలువ చేసే బస్సు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. జోగిపేటలో 150 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరం వరకు పి. హెచ్.సి ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ల ఇందిరమ్మ ఇల్లు కేటాయించిందని తెలిపారు. గతంలో మెదక్ జిల్లా అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి మెటల్ కుంట చౌరస్తా వరకు 45 కిలోమీటర్ల దూరం వరకు దూరం 31 కోట్లతో డబల్ బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో 10 సంవత్సరాల పాటు ఈ రోడ్డుకు ఎలాంటి మరమ్మత్తు పనులు చేయకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు గా ఏర్పడ్డాయి. ఇట్టి రోడ్డును మెదక్ జిల్లా అల్లాదుర్గం నుండి మెటల్ కుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ నాలుగైదు మండలాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందన్నారు.సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండల కేంద్రంలో కేంద్రంలో 12 కోట్ల నిధులతో 35 పడకల ఆస్పత్రిని ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి, భూమి పూజ చేయడం కూడా జరిగిందన్నారు. వైద్య సేవల కోసం మండలానికి కొత్త అంబులెన్సును కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# పోచమ్మ తల్లికి దుద్దెడ ఆర్యక్షత్రియ కులస్తుల బోనాలు



కొండపాక ,నవంబర్07(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ప్రతి సంవత్సరంలాగే ఈ యెడు కూడా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పోచమ్మ తల్లికి అర్యాక్షత్రియ కులస్థులు ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ బోనాల సందర్బంగా పంభాల వాళ్ళ పూజలతో, దప్పు వాయిద్యాల మధ్య, ఆనందోత్సవాలతో ఇంటికొక బోనం ఎత్తుకుని వెళ్లి అందరిని క్షేమంగా, సుఖసంతోషాలతో కాపాడాలని, మా మొక్కులు తీర్చాలని కోరుకుంటూ అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్యక్షత్రియ కుల ఆడబిడ్డలు, సంఘం నాయకులు, కులస్థులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ కొరకే కార్టన్ సెర్చ్ మందమర్రి సీఐ





మందమర్రి,నవంబర్ 07 (వుదయం విలేకరి): మందమర్రి మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో గురువారం రోజు తెల్లవారుజామున మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 36 పత్రాలు లేని వాహనాలని ఒక్క ఆటోని స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంలో సిఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు.కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన మాకు సమాచారము ఇవ్వాలని , అట్టివారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, కాశీపేట ఎస్సై ప్రవీణ్, దేవపుర్ ఎస్సై ఆంజనేయులు, ఆర్ఎస్ఐ శివ మందమర్రి అదనపు ఎస్సై శ్రీనివాస్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 7వ డివిజన్ లో ఘనంగా ఛట్ పూజ వేడుకలు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 7,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛట్ పూజలో ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ పాల్గొని మహిళాలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీక మాసంలో జరుపుకునే పూజ పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్య భగవానుని ఆరాధిస్తారని దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 191ఎన్టీఆర్ నగర్ ఛట్ పూజ నిర్వాహకులు రాజేష్, జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్, ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం చేసిన కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



సూర్యాపేట నవంబర్ 7(వుదయం) సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్లలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు ఇల్లు పూర్తిగా కాలిపోగా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఉర్పు బాలరాజు,మహేశ్వరీ ల కుటుంబాలకు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు దుప్పట్లు, బట్టలు, నిత్యవసర సరుకులు వంట సామాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు,జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇరిగి కోటేశ్వరి, సభ్యులు ఈశ్వర్ చంద్ర ఆర్ ఐ గోపి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కు ఆర్థిక సహాయం



కోదాడ రూరల్ నవంబర్ 7(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కాసాని తిరుపతేశ్వరరావు ఆటో తోలుతూ జీవనం సాగించేవాడు. ఇటీవల ఆటో అగ్ని ప్రమాదానికి గురికాగా అతని కుటుంబం ఉ పాధిని కోల్పోయింది. విషయాన్ని తెలుసుకున్న కాపుగల్లు గ్రామ మాజీ సర్పంచ్ తొండపు సతీష్ కుమార్ మానవతా దృక్పథంతో డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో అన్నా బత్తుల సుధాకర్, బాలేబోయిన రాజు, భాషకర్ల నరసింహారావు ల సహాయంతో రూ 75000 ఆర్థిక సహాయాన్ని తిరుపతేశ్వరరావు కు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. జీవనోపాధి కోల్పోయిన తనకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నాయకులకు తిరుపతేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రామారావు, పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం,ముత్తవరపు వీరయ్య ,జిల్లా బోసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వేళలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

అలంపూర్ నవంబర్ 7 (వు దయం ప్రతినిధి)అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ మండల కేంద్రంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడం లేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9గంటల నుండి 4.15ని. వరకు తరగతులు నిర్వహించాలి. 10 తరగతి వారికి ప్రత్యేక తరగతులు అని సాయంత్రం 5.15 ని. వరకు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఏవి పట్టించుకోకుండా వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు 10 తరగతి వారికి ఉదయం 7గంటల నుండి సాయంత్రం దాదాపు 7గంటల వరకు నడుపుతూ పిల్లల ఆరోగ్యాలతో ఆటలాడు కుంటున్నారు. కొంత మంది విద్యార్థులు అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టు తిరుగుతూ అటు తరగతులకు పోక ఇటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత మండల విద్యాధికారి రాములు వచ్చిన తరువాత అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల నడపాలని తెలిపారు. వారు చెప్పిన వాటిలో దేనిని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించడం లేదు. విద్యార్థులకు వత్తిడి లేని విద్యను అందించాలని తెలిపిన అవేవి తమకు పట్టనట్లు వారి ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు.గతంలో వుండే మండల విద్యాధికారికి రెండు, మూడు మండలాలు ఇంచార్జి ఉండేవి.
పర్యవేక్షణ సరిగా ఉండేది కాదు. ఇప్పుడు ప్రతి మండలానికి ఎమ్ఈఓ వున్నారు. కానీ పర్యవేక్షణ లేనందున ఇష్టం వచ్చినట్లు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో మండల విద్యాధికారిని చరవాణిలో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. కావున అధికారులు ఇప్పటికైనా పర్యవేక్షణ చేసి విద్యార్థులకు వత్తిడిలేని విద్య అందేటట్లు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డికి పలు ఆహ్వానాలు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 7,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్రసీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కుమారుడు సాయి రాజేంద్ర ప్రసాద్ వివాహ వేడుకకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.పరమేష్ నాయక్ మేయర్ ను కలిసి వారి నూతన గృహ ప్రవేశ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని, ప్రగతి నగర్ రెడ్డి సామాజిక వర్గం సభ్యులు మేయర్ ను కలిసి రెడ్డీస్ కార్తీక మాసవన బోజనాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగలరని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాంబ శివారెడ్డి, శేఖర్ రెడ్డి, శివారెడ్డి, బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మడికొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జనగామ, నవంబర్ 7(ఎ.ఎం.ఎస్): కాజీపేట మండలం మడికొండ దర్గా కాజీపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, తొట్ల రాజు యాదవ్, దువ్వ శ్రీకాంత్, నోడల్ ఆఫీసర్ యమునా రైతులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

పటాన్‌చెరు, నవంబర్ 7(ఎ.ఎం.ఎస్): పటాన్చెరు డివిజన్ల పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్, శ్రీ సాయి నగర్ కాలనీలలో 61. 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ల పనులకు స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.

## అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామాల్లో చలి ఎక్కువ

జహీరాబాద్, నవంబర్ 7(ఎ.ఎం.ఎస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో గురువారం 20 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. చలి పెరగడంతో ఉదయం వేళ జనాలు బయట కాలు పెట్టడానికి ఇష్టపడలేదు. పొగ మంచుతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు అచలాపూర్ విద్యార్థులు ఎంపిక

బెల్లంపల్లి, నవంబర్07 (వుదయం ప్రతినిధి) రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా పరిషత్ అచలాపూర్ విద్యార్థులు ఎంపికైనట్లు పి.డి. ఏ సాంబమూర్తి తెలిపారు. %ూ%6న (బుధవారం) రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ బాయ్స్ రెజ్లింగ్ టోర్నమెంట్ లో తాండూరు మండలం అచులపూర్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న బి. అభిరామ్, 7వ తరగతి చదువుతున్న ఏ. రిత్విక్ లు మంచిర్యాల జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించి జోనల్ స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. నేటి (శుక్రవారం) నుండి 10 వరకు వీర అభిమన్యు వ్యాయామశాల, గంగపుత్ర సంఘం, జియాగూడ హైదరాబాద్ లో జరుగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్



రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. ఉమాదేవి, ఉపాధ్యాయులు డి. రాజేశ్వర్ రావు, ఎస్. శ్రీనివాస్ , సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్, భాస్కర్, రవి, కె.శ్రీనివాస్, అంజిరెడ్డి, డి. శ్రీనివాస్ ,జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ ఫణి రాజా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిలుకమ్మ, అచులాపూర్ గ్రామ పెద్దలు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

### బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలి

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు ముంఖాల దాసు



నల్లగొండ నవంబర్ 07(వుదయం ప్రతినిధి) : బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలని తెలంగాణ ప్రైదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ముంఖాల దాసు అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ సర్వసభ్య సమావేశం నల్లగొండలోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలొ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్ర పోషించిందని అన్నారు. నవంబర్ 20వ తేదీన గాంధీభవన్లో జరగబోయే

అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శాతబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నాడు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికిందన్నారు. నాడు బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తే.......నేడు రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన మొదలుపెట్టిన 11 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం చేస్తూనే నిరుద్యోగాలకు ఉద్యోగ కల్పన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనేక చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. మూసి ప్రక్షాళన, ఫోర్త్ సిటీ , హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, స్టేట్ సెక్రటరీ గండూరి నర్సింహా ,సూర్యాపేట జిల్లా సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు శకుంతల ,నల్గొండ జిల్లా వైస్ ప్రసిడెంట్ ఇర్ఫాన్, జనరల్ సెక్రటరీ ఆరిఫ్, నల్గొండ సెక్రటరీ అవంచల వెంకటేష్ ,మిర్యాలగూడ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ప్రమీల, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఆకుల పరమేశ్వరి , మునుగోడు నియోజకవర్గ సేవాదళ్ ప్రసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ , కాంగ్రెస్ సేవాదళ్ బ్లాక్ , మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ కొట్టాడని యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య





అందోల్, ,నవంబర్07(వుదయం ప్రతినిధి): పోలీస్ కానిస్టేబుల్ కొట్టాడని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం. రాంపూర్ గ్రామానికి చెందిన తలారి కిషన్ (36) అనే యువకుడు తన సెల్ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి బుధవారం రాత్రి వెళ్ళినట్లు వారి బంధువులు తెలిపారు. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ సాయిలు ఫిర్యాదు తీసుకోవడానికి నిరాకరించడమే కాక కొట్టాడని మనస్థాపనతో తన గ్రామానికి వెళ్లిన కిషన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు బంధువులు కలిసి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. యువకుడి చావుకు కారణమైన కానిస్టేబుల్ సాయిలు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి వారిని శాంతింపజేసి మెదక్ జిల్లా డిఎస్పి తో మాట్లాడించారు. న్యాయం చేస్తామని డిఎస్సి హామీ ఇవ్వడంతో వారు ధర్నా విరమించారు. మృతిని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

# ఆసుపత్రిని తనిఖీలు చేసిన డీఎంహెచ్ఓ

అశ్వారావుపేట, నవంబర్ 7(ఎ.ఎం.ఎస్): కొత్తగూడెం పట్టణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. ఎల్. భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య సేవల గురించి డా. రాకేశ్ ని అడిగి తెలుసుకున్నారు. 30 ఏళ్లు దాటిన వారికి ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించాలని డీఎంహెచ్ఓ సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్ తో బాధపడుతున్న వారికి పాలియేటివ్ కేర్ సెంటర్లో సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

# మన మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతల సహకారంతతో 20,000 వేల రూపాయల చెక్కు అందజేత

యాదాద్రి భువనగిరి /నవంబర్ 07 వుదయం పతినిధి :-మోత్కూర్ మండల కేంద్రం అన్నెపువాడలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొనతం యాదయ్య కుటుంబానికి మన మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతల సహకారంతో సేకరించిన అమౌంట్ 20,000 వేల రూపాయల చెక్కు



మరియు 75 కేజీల బియ్యం మరియు ఇతర కిరాణా సామాన్లను ఈ రోజు యాదయ్య భార్య సుజాతమ్మ కొడుకు అంజయ్య లకు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య మరియు మండల కాంగ్రెస్ నాయకుడు బద్దం నాగార్జున్ రెడ్డి ల చేతులమీదుగా అందిచడం జరిగింది మన మోత్కూర్ స్వచ్ఛంద సేవా సంస్థ నిరుపేదలకు, నిరుపేదవిద్యార్థులకు,వృద్ధులకు, వికలాంగులకు, ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆ కాలనీ వాసులు ,గ్రూప్ సభ్యులను అభినదించారు....

ఈ కార్యక్రమంలో గ్రూపుప్రతినిధులు దబ్బేటి సోంబాబు,కారుపోతుల వెంకన్న గౌడ్,మొరిగాల శ్రీనివాస్,చల్ల వెంకట్ రెడ్డి, కోమటి జనార్దన్,జినుకల కనకయ్య,తమ్మినేని శ్రీనివాసరావు, మెంట నగేష్,దంతురి కృష్ణ,సుధాగాని ఆంజనేయులు,కొల శ్రీనివాస్, బండారు రాజ్ కోటి,జంగా సురేష్, అలకుంట్ల నర్సింహ,డెంకల రవి, టెంట్ దాత చాపల అంజయ్య, రాములు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన బిఆరెస్ నాయకులు

కొండపాక ,నవంబర్07(వుదయం ప్రతినిధి): మండల పరుధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు గురువారం రోజు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసారు బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్. గ్రామానికి చెందిన లక్ష్మి 45000, పిల్లి యమున15,500, కాటపాక కనకవ్వ 9000, ప్రజ్వల 17000, మర్పడగ స్వప్న 17,500, బీరయ్య 14000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నాయకుడు అనేవారు ప్రజలకు చేరువగా ఉండాలని,ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవాలని కేసీఆర్ సూచన మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలోనే సరియైన సంతృప్తి ఉంటుందని



అన్నారు. ఉమ్మడి కొండపాక మండలానికి సంబంధించిన ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకుని ఉంటే గనక మమ్ములను సంప్రదిస్తే సీఎంఆర్ఎఫ్ ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు ఎర్రబోయిన కనకయ్య, యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, నాయకులు బసవరాజు నవీన్ చంద్, రాకేష్ గౌడ్, చిక్కుడు సాయికిరణ్, పబ్బోజు శ్రీధర్, వినయ్ చారి, బన్నీ గౌడ్, పిల్లి శ్రీనివాస్, కాటపాక బద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల అరెస్ట్...




కుత్బుల్లాపూర్, నవంబర్ 7,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని ఇటీవల ధ్వంసం చేసిన నలుగురు దుండగులను బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్ ఓ టి పోలీసులు అరెస్ట్ చేశారు. తేదీ: 04.11.2024 అర్ధరాత్రి సమయంలో ప్రగతి నగర్లోని లేక్ వ్యూ కాలనీలో గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారనే జెగ్గా మధు సుధన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించి తేదీ: 07.11.2024 మధ్యాహ్నం సమయంలో బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్ ఓ టి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఈ కేసులో నిందితులైన నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతూ నిందితులు 1. కొప్పడి నవీన్ 2. వరలక్ష్మి నరసింహ 3.తన్నరు బ్రహ్మయ్య 4. కూరాల ప్రవీన్ ల నుండి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామని నిందితులు అందరూ బాచుపల్లి పరిధిలోని 191 కాలనీ, ప్రగతి నగర్కు చెందినవారుగా గుర్తించామని తెలిపారు. నలుగురు నిందితులు విగ్రహం సమీపంలో తరచుగా రాత్రి సమయంలో మద్యం సేవించడానికి వచ్చేవారని అక్కడ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయగా అక్కడ మద్యం సేవించడానికి ఇబ్బందిగా ఉందని భావించి విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు విచారణలో తేలిందని తెలిపారు. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసినందుకు గాను బాలానగర్ జోన్ డీసీపీ బాచుపల్లి పోలీసు అధికారులు, ఏసీపీ కూకట్పల్లి, ఇన్స్పెక్టర్ బాచుపల్లి, బాలానగర్ జోన్ ఎస్ ఓ టి సిబ్బందిని అభినందించారు.

# రాచాల ఎఫెక్ట్... ఇర్ఫాన్ ట్రాన్స్ ఫర్

– వనపర్తి సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేసిన కలెక్టర్







వనపర్తి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి):వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్ ను రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే గత నెల 30 న ఇక్కడ నుండి బదిలీ అయిన ఇర్ఫాన్ ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రిలీవ్ కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వనపర్తి లోనే కొనసాగుతుండటంతో బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బుధవారం వనపర్తిలో ప్రెస్ మీట్ పెట్టి అవినీతి అధికారి ఇర్ఫాన్ ను వెంటనే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో స్పందించిన కలెక్టర్ అతనిని వెంటనే రిలీవ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ధరూర్ విద్యార్థి ఎంపిక




గద్వాల నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ విద్యార్థి చింటూ 6-11-2024 నాడు మహబూబ్ నగర్ లో జరిగిన రగ్బీ సెలక్షన్స్ లోఅండర్ 17 విభాగంలో గద్వాల జిల్లా తరపున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచాడు. ఈ ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.డి. శ్రీనివాసులు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ పదవ తరగతి విద్యార్థి చింటూ నవంబర్ 10వ తేదీ నుండి 12 తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ 17 రగ్బీ పోటీలు రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లోని కె ఎల్ ఆర్ గ్రౌండ్స్ లో జరుగుతాయి . ఈ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావాలని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రెడ్డి, రాఘవేంద్ర, పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

# జిల్లా వైద్య అధికారులు, సిబ్బందితో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సమీక్ష సమావేశం



గద్వాల నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య అధికారులతో వైద్య సిబ్బందితో డాక్టర్ బి. రవీందర్ నాయక్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం సమావేశమై వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్కే. సిద్ధప్ప ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, డైరెక్టర్ ను ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ జాతీయ రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు, మాత శిశు సంరక్షణ కార్యక్రమం, జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, జాతీయ టిబి, కుష్టు వ్యాధుల కార్యక్రమాలు, అసాంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమము పిసి పిఎన్ డిటి యాక్ట్ 1994 క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 మొదలగు కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సంధ్యా కిరణ్ మై, డాక్టర్.కే. నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ రిజ్వానా తన్వీర్, డాక్టర్ . ప్రసూన రాణి, డాక్టర్ జి. రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెకుముకి సైన్సు పరీక్ష నిర్వహణ



అలంపూర్ నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) అయిజ మండలంలోని ఉత్తనూరు గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్రం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వారి సహకారంతో నిర్వహించే చెకుముకి సైన్సు సంబరాలు 2024 పాఠశాల స్థాయి టాలెంట్ టెస్ట్ ను తేదీ 7 నవంబర్ 2024న 8, 9, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో ఉన్నత విద్యా ప్రమాణాలను సాధించి సైన్స్ పట్ల మక్కువ పెంచుకునే విధంగా విద్యార్థుల్లో ఉండే జిజ్ఞాసను బయటకు తీయడానికి, పరిశోధన రంగం పట్ల ఇష్టాన్ని పెంచుకోవడం కొరకు, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలన ఆసక్తిని రేకెత్తించడానికి శాస్త్రీయ దృక్పథాన్ని, భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించాలని పెంచడానికి ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉపయుక్తం అవుతుందని పరీక్ష నిర్వాహకులు తెలిపారు. వివిధ రంగాలలో విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దతూ ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక రంగంలో నైపుణ్య అభివృద్ధి సాధిస్తూ కొత్త ఆవిష్కరణలు కనుగొనాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సోమశేఖర్ రెడ్డి తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

# బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికలసన్నాహక సమావేశ్నీ ప్రారంబిస్తున్నఈటెల..

బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికలసన్నాహక సమావేశ్నీ ప్రారంబిస్తున్న ఈటెల

హైదరాబాద్ నవంబర్ 7 బిజెపి తెలంగాణ సంస్థాగత ఎన్నికల కోసం సికింద్రాబాద్ లోని రాజరాజేశ్వరి గార్డెన్ లో గురువారం పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడానికి కేంద్ర మంత్రి,

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల పర్వం-2024, రాష్ట్రస్థాయి కార్యశాల కార్యక్రమాన్ని జ్యోతిని విలిగించి ప్రారంబిస్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.

## కుటుంబ సర్వేని పరిశీలించిన జడ్పీ సీఈవో రామ్ రెడ్డి,





ఖానాపురం నవంబర్ 7 వుదయం ప్రతినిది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కులగనన కుటుంబ సర్వేను జడ్పీ సీఈవో రామ్ రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను జెడ్పి సీఈవో పరిశీలించి కుటుంబ సర్వే చేస్తున్న అధికార బృందానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, సర్వే అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి.

### కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా.



కాగజ్ నగర్, నవంబర్ 7,(వుదయం ప్రతినిధి) :సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలు కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సేపరేట్ హెల్త్ చెక్ అప్



చెన్నరావుపేట ,నవంబర్07(వుదయం ప్రతినిధి): వయోవృద్ధ సంఘం చెన్నారావుపేట వారి ఆధ్వర్యంలో ఈరోజు హెల్త్ క్యాంపు నిర్వహించడమైనది. ప్రతి నెల మొదటి గురువారం రోజులో భాగంగా ఈరోజు కూడా గ్రామంలోని వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు కోసం డాక్టర్ సరోజన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్



లక్షెట్టిపేట నవంబర్ 7(వుదయం ప్రతినిధి):: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జ్ ఆసాదుల్లా షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక బాలురు పాఠశాల లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నూతన సమాజానికి తోడ్పాటును అందిస్తారని అన్నారు న్యాయ శాస్త్రాన్ని ప్రతి ఒక్కరు చదవడానికి ముందుకు రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్, ఏ జి పి సత్యం, న్యాయవాదులు కొమిరెడ్డి సత్తన్న, శివ శంకర్, సురేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ హోల్డ్ సర్వేను పరిశీలించిన ఎమ్ పి డి ఓ.వెంకటయ్యా



అలంపూర్ నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా అయిజ మండలంలో ఎమ్ పి డి ఓ. వెంకటయ్య గురువారం బింగి దొడ్డి, తూముకుంట గ్రామాలలో జరుగుచున్న హౌస్ హోల్డ్ సర్వే పరిశీలించడం జరిగింది. హౌస్ హోల్డ్ సర్వేలో ఎలాంటి పొరపాటు లేకుండా సర్వే నిర్వహించ వలెనని అంగన్వాడీ టీచర్లకు చెప్పడం జరిగింది. ఒకే ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు అన్నదమ్ములు నివసిస్తుంటే వారికి వేరువేరుగా వంట చేసుకుంటే వారిని విడివిడిగా నమోదు చేయవలెను. లేకుంటే ఒకే ఇంటిగా పరిగణించవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత కృషి చేస్తా

**ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తా**
**పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి..**
**సేవ చేయడం కోసం వచ్చాను ఒకసారి ఆశీర్వదించండి**
**జగిత్యాల, కోరుట్లలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 07( వుదయం ):ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తానని అలాగే ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు. జగిత్యాల, కోరుట్ల పట్టణాల్లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు, హై స్కూల్లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులను నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించాలని కోట్లు అభ్యర్థించారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం, వారికి విస్తృతంగా సేవలు అందించడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. సంపాదించడానికి కాదు సేవ చేయడానికే ఎమ్మెల్సి అభ్యర్థిగా బరిలో ఉన్నానని అన్నారు. నిరుద్యోగులు పట్టుభద్రుల పక్షాన శాసనమండలిలో గళం వినిపించడానికి ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత భవిష్యత్తును అందించమన్నారు. ఇప్పుడు నిరుద్యోగులు పట్టభద్రులకు అండగా ఉండడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు. నిరుద్యోగులు పట్టుభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఇంతవరకు సమగ్రమైన చర్చ జరగలేదని, వారి సమస్యలపట్ల అవగాహన ఉన్న నేను వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎంతో మందికి సహాయం చేస్తు తోడుగా ఉంటూ ముందుకు వెళుతున్నానని, ఆస్తులను కాపాడుకోవడానికి, సంపాదించుకోవడం కోసం రావడం లేదని సేవ చేయడానికే మాత్రమే వస్తున్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అద్వర్యంలో జాబ్ క్యాలెడంర్ విడుదల చేశారని గుర్తు చేశారు.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు, ఇదివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు కూడా ఓటు హక్కు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఏవైనా సవరణలు ఉంటే సరిదిద్దుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు, పట్టుభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా ముగించిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.. అతి తక్కువ సమయంలో నిరంతరం శ్రమిస్తూ ఓటరు నమోదులో చురుకుగా పాల్గొని 1 లక్ష 23 వేల సభ్యత్వం కు కృషిచేసిన టిం వి యన్ ఆర్ సభ్యులను అభినందించారు..

## సర్వేను పరిశీలించి, కొనుగోలు కేంద్రాలలో తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 7 వుదయం ప్రతినిధి: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం పంటను సాధించిన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వడ్లు విక్రయించాలని దళారులకు అమ్మి మోసపోవద్దని రాజపేట మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ తెలిపారు. గురువారం రాజాపేట మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యామ్ సుందర్, ఎంపివో ఆవుల కిషన్ లు చల్లూరు గ్రామంలోని వరి ధాన్యము కొనుగోలు కేంద్రన్ని సందర్శించినారు. అక్కడ రైతులతో ముచ్చటించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్ల లోనే ధాన్యం విక్రయించాలి దళార్లను నమ్మి మోసపోవద్దు అన్నారు . అక్కడ నుండి కల్వపల్లి, బసంతాపూర్ గ్రామాల్లో జరుగుచున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సర్వే ను పరిశీలించి ప్రజలంతా సహకరించాలని కోరారు. సర్వే చేసిన ఇళ్ళను పరిశీలించినారు. చల్లూరు లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసి పంపిణీ చేసిన భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్ సివి రామన్ జయంతి వేడుకలు

*బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి*



అలంపూర్ నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో కొత్త బస్టాండు సర్కిల్ నందు సర్ సివి రామన్ జయంతి సందర్భంగా బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ సర్ సి.వి.రామన్ అని పిలవబడే సర్ చంద్రశేఖర వెంకట రామన్ భారతదేశపు అత్యంత ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్తలలో ఒకరని భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి అన్నారు. అతను 1928లో రామన్ ఎఫెక్ట్ యొక్క సంచలనాత్మక ఆవిష్కరణకు ప్రసిద్ధి చెందాడు, కాంతి పరిక్షేపణ రంగంలో సి వి. రామన్ యొక్క మార్గదర్శక కృషి అతనికి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించి పెట్టిందని అన్నారు. ఫిబ్రవరి 28, 1928న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు అతను కీర్తించబడ్డాడు. ఇది కాంతి వికీర్ణాన్ని అర్థం చేసుకోవడంలో గణనీయమైన పురోగతికి దారితీసింది. సి వి. రామన్ జీవిత చరిత్ర, విజయాలు భారతదేశం గర్వపడేలా చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ నాయకులు భీమన్న, కృష్ణ, వెంకటేష్, మల్లయ్య, అరుణ్, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి అందాలను చూసి పులకించిన విద్యార్థులు



జన్నారం,నవంబర్ 7(వుదయం విలేఖరి) ప్రకృతి అందాలను చూసి విద్యార్థులు పులకించిపోయారు.
గురువారం రోజున ఉదయం జన్నారం మండలంలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని గోందుగూడలో తాళ్లపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పర్యటించారని ఎఫ్ ఆర్ ఓ సుష్మారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీతాకోకచిలుకలు,పక్షులు ప్రకృతి అందాలను చూసి వాటి యొక్క జీవ వైవిధ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే అడవిలో వన్యప్రాణుల రక్షణ,గడ్డి క్షేత్రాల పెంపకం పై తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు అటవీ అధికారులు ఎంతో ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ లు సాగరిక, రహీముద్దీన్,లాల్‌భాయ్,తన్వీర్ పాల్గొన్నారు.

## చెగ్యం గ్రామ బొడ్రాయి సాక్షిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీనీ నెరవేర్చి చూపించాం




జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 07 ( వుదయం) :వెల్గటూర్ మండలంలోని చేగ్యం ముంపు బాధితులకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 18 కోట్ల రూపాయల నష్టపరిహారానికి సంబంధించిన చెక్కులను గురువారం రోజున చేగ్యాం గ్రామంలోని స్థానిక రైతు వేదిక వద్ద లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ఎంపి వంశి గారితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సంబంధించి మిగిలిన 63 మంది లబ్దిదారుల నష్ట పరిహారానికి చెందిన చెక్కులను ఎంపి వంశి గారితో కలిసి పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని,ఇట్టి ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద తమ తాతల కాలం నుండి వస్తున్న భూములను ఈ ప్రాంత ప్రజలు కోల్పోవడం జరిగిందని,వారికి సంబంధించిన పరిహారం అందించే విషయంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ నాయకులు ఎన్నడూ పట్టించుకోలేదని,చెగ్యం గ్రామాన్ని ముంపు ప్రాంతంగా ప్రకటించడంలో పెద్దలు కీ.శే కాక వెంకట స్వామి పాత్ర ఎంతో ఉందని,తాను జడ్పీ చైర్మన్ గా ఉండి వివేక్ ఎంపిగా ఉన్నప్పుడు ఇట్టి ప్రాంత విషయం పైన శ్రీధర్ బాబు గారి దృష్టికి,ముఖ్యమంత్రి దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడం జరిగిందని,బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో ముంపు బాధితులు వారి పరిహారం కోసం చేసిన ప్రతి నిరసనలో, ధర్నాలో వారి వెంట మేము ఉన్నామని,తాను ఎన్నికల సమయంలో గ్రామ బొడ్రాయి సాక్షిగా దశల వారీగా బాధితులకు పరిహారం ఇప్పిస్తాం అని ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని,ఇంకా ఎవరికైనా అర్హత ఉండి పరిహారం అందని వారి ఉంటే వారికి కూడా పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జగిత్యాల అర్ డి ఓ మధుసూదన్ ,మండల అధికారులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటి కుటుంబ సర్వే ఎన్యూమారేటర్ అధికారులకు ప్రజలు సహకరించాలి

**నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్**

హైదరాబాద్ నవంబర్ 7 ( )బీకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వొస్తే బీసీ కులగనన లో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిపించితమన్నా మాటను నిలబెట్టుకున్నారని నవాబుపేట్ మండల ఉపాధ్యక్షులు మీనపల్లి శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ అన్నారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ జనాబా నిష్పతి ప్రకారం బీసీ రిజర్వేషన్ లు కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఈనెల ఆరో తేదీ నుంచి ఇంటి ఇంటి కుటుంబ సర్వే జరిపించి నెల రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరిందని తెలిపారు. గ్రామాల్లోకి ఇంటి ఇంటి కుటుంబ సర్వే చేయడానికి ఎన్యూమారేటర్ అధికారులు వొస్తున్నారు కావున వారికి మనము సహకరించి ఆధార్,రేషన్, పట్టాదార్ పాస్ బుక్, ఇతర మనదగ్గర ఉన్నవి చెప్పండి మనగ్రామంలో ఎవరైనా వేర ప్రాంతంలో ఉంటే సమాచారం ఇచ్చి రపించాలని వారు విజ్ఞప్తి చేసారు. బీసీ కులగననకు రాజకీయలకు అతీతంగా సహకరించాలని వారు కోరారు. బీసీ ల కులగనన వలన విద్య ఉపాధి వైద్యం రాజకీయ సామాజిక ఎన్నో ఉ




పాధి అవకాశాలు పొందుతారు కావున గ్రామాల్లో ఉండే కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ , యాదగిరి , వెంకట్ , దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

శాయంపేట07 (వుదయం ప్రతినిధి) శాయంపేటపోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్



కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సమగ్ర సర్వేహనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...

ఎల్కతుర్తి నవంబర్ 7 (వుదయం ప్రతినిది) హనుమకొండ: ఎన్యుమరేషన్ బ్లాకుల ప్రకారం జిల్లాలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఎన్యుమరేటర్లను ఆదేశించినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్



ను సర్వేకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా సమగ్ర వివరాలు తీసుకున్న అనంతరం సంబంధిత ఇంటికి సర్వే పూర్తి చేసినట్లు వేసిన స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. సర్వేకు సంబంధించి ఎన్యూమరేటర్ కు కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు సమగ్ర వివరాలను ప్రజలు తెలియజేయాలని, ఆధార్ కార్డ్,పాస్ బుక్, రేషన్ కార్డులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వీటిని అందుబాటులో ఉంచినప్పుడు ఎన్యుమరేటర్లకు సర్వేలో వివరాలు తెలియజేయవచ్చన్నారు. జిల్లాలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వేను చేపట్టేందుకు ఎన్యుమరేటర్లను, సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం సర్వే సాగుతుందన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ ను నియమించినట్లు చెప్పారు. 10 ఎన్యూమరేషన్ బ్లాక్ లకు ఒక సూపర్వైజర్ ను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో 1917 ఎన్నిమరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, సూపర్వైజర్లు 260మందిని నియమించినట్లు తెలిపారు. రిజర్వు సిబ్బందిని కూడా అందుబాటులో ఉండే విధంగా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే చేసేందుకు ఎన్యుమరేటర్లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించినట్లు చెప్పారు. ఎన్యుమారేటర్లకు సర్వే కి సంబంధించిన మార్గదర్శకాలపై జిల్లా, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు . సర్వేను రెండు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా గుర్తించబడిన ఇళ్ల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్ ప్రకారం ప్రతి ఇంటికి సర్వే అనంతరం స్టిక్కర్ ను వేస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి ఇంటిని సర్వే చేస్తారని పేర్కొన్నారు. సర్వేకు ప్రతి కుటుంబం సహకరించాలని, సమగ్ర వివరాలను అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఎక్కడైనా సర్వే మిస్ అయితే సంబంధిత పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగత్ సింగ్, సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ సున్నపురాయి గని కి పలు విభాగాల్లో బహుమతులు





కాసిపేట నవంబర్ 7 (వుదయం విలేకరి) 39 వ సున్నపురాయి గనుల భద్రత వారోత్సవాల సందర్భంగా- 2024 వ సంవత్సర వారోత్సవాలు హైదరాబాద్ రీజియన్ జోనల్ -2 ముగింపు సభ లో మంచిర్యాల జిల్లా, దేవాపూర్ సున్నపురాయి గని టి టి జి ఎం డి సి లిమిటెడ్ ( ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్) నందు ఘనంగా నిర్వహించారు భద్రత ఉత్పత్తి రంగంలో ప్రతిభ కనబరిచిన గనులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో దేవాపూర్ సున్నపురాయి గని ఓవరాల్ పెర్ఫార్మెన్స్ లో ద్వితీయ బహుమతి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ సేఫ్టీ మేనేజ్మెంట్ సిస్టం లో ప్రథమ బహుమతి సేఫ్ మైన్ వర్కింగ్, లోడింగ్ ట్రాన్స్పోర్టేషన్, ఎలక్ట్రికల్ ఇన్స్టాలేషన్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించింది బహుమతులను డైరెక్టర్ ఆఫ్ మైన్స్ %డ% సేఫ్టీ,

నాగేశ్వరరావు చేతుల మీదుగా సంస్థ యూనిట్ హెడ్, బాల గిరిధర్ రాజశేఖర్ రెడ్డి జనరల్ మేనేజర్ మైన్స్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, సహారే గని అధికారులు అందుకున్నారు. ఈ సందర్భంగా యూనిటెడ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఇది గని ఉద్యోగుల సమిష్ఠ కృషితో సాధ్యమైనదని పేర్కొన్నారు

# ఇరుకు కార్యాలయంతో ఇక్కట్లు



అనంతగిరి, వుదయం ( నవంబర్ 07) పల్లె సమస్యలను చర్చించేందుకు పరిపాలన చేపట్టేందుకు వీలుగా ఉండే గ్రామపంచాయతీ కార్యాలయం సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో ఇరుకైన గ్రామపంచాయతీ భవనంలో కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది కనీసం మరుగు దొడ్డి కూడా లేవు గత ప్రభుత్వ పాలకులు వల్ల ఈ సమస్య ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కరించాలంటే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే సాధ్యం అవుతుందని తెలిపారు. వెంటనే కొత్త గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని గ్రామ ప్రజలు వెంకటరెడ్డి కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : నవంబర్ వుదయం ప్రతినిధి : మండలంలోని దిల్వార్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పళ్ళ జైపాల్ రెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో గురువారం వారి దశదిన కర్మలో పాల్గొని జైపాల్ రెడ్డి తల్లీ చిత్ర పటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి మారయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలను ఆంజనేయులు, ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిలర్ శమంతకమణి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు పరిధికి మించిన వైద్యం చేస్తున్నారని..

. భద్రాచలంనియోజకవర్గం ,నవంబర్07(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో వీ హెచ్ కొయ్యూరులో ఆర్ఎంపీ పి.ఎం.పి లతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలోని ఆర్ఎంపీలు మరియు పిఎంపీలు పరిధికి మించిన వైద్యం చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది ఈ విధానంలో మార్పు రాకపోతే చర్యలు తీసుకోబడునని తెలియ





జేశారు. జ్వరం కేసులను సమాచారం అందించాలని తెలియజేశారు. అధికమైన యాంటీబయోటిక్స్ వాడరాధని తెలియజేశారు. రిఫర్ చేసిన కేసుల సమాచారం కూడా తెలియజేయాలని తెలిపారు. ఆర్ఎంపీలు/పి యంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి , సబ్యూనిటీ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ, రాంప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 7, ( ఉదయం జిల్లా ప్రతినిధి )గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలం పగిడి గ్రామనికి చెందిన ఆత్రం అమృత రావు అను వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నట్లు ఉన్న సమాచారం మేరకు తేది: 12.10.2021 న అప్పటి జైనుర్ ఎస్సై విష్ణు వర్ధన్ తనిఖీ చేయగా గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. జేనూర్ సీఐ హనూక్ అతనిపై ఎన్డీపీస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడు కి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు 1,00,000 రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్సై రామకృష్ణ, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ మరియు కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు.

# సైబర్ నేరాలపై







పినపాక నియోజకవర్గం ,నవంబర్07(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలంపోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై 14 టైర్ల టిప్పర్ లారీల ఓనర్ల తో అవగాహన సదస్సు సదస్సులో పాల్గొన్న ఎస్సై మేడాప్రసాద్, ఎస్సై రంజిత్, మోహన్,వీరు గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంక్ సంబధిత వ్యక్తులమని ఓటీపీ అడిగితే ఎవ్వరూ చెప్పవద్దు

# రోడ్లను కళ్ళాలుగా మార్చి ధన్యాన్ని పోసి వాహనదారుల ప్రాణాలు తీయొద్దు

**ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం**

**- రైతులు రోడ్లపై ధాన్యాన్ని పోసి వాహనదారులకు ఇబ్బందులు కలిగించొద్దు**

**- రోడ్డు ప్రమాదాల నివారణకు రైతులు బాధ్యత వహించాలి జిల్లా రైతులకు ఎస్పీ సూచన**

**- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



వనపర్తి నవంబర్ 07 (వుదయం ప్రతినిధి): రోడ్లపై ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పడం వల్ల ధాన్యం కుప్పలు కనపడక ధాన్యము కుప్పకు ఢీకొని చనిపోయిన సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయని ఎస్పీ సూచించారు. మన జిల్లాలో జరిగి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్లపై ధాన్యాన్ని పోయవద్దని, ప్రమాదాలకు కారణం కావద్దని రైతులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం పోసి కల్లాలుగా మార్చడం వల్ల వాహనదారులు రాత్రి సమయాలలో గమనించక ప్రమాదాలు జరిగి చనిపోతున్నారని ఆయన తెలిపారు. బావుల దగ్గర ఇండ్ల వద్ద లేదా సొంత పొలాల్లో ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ప్రత్యేకంగా కళ్ళాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి వాహన దారులకు ఇబ్బంది కలిగించి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దని రైతులను కోరారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని వాహనదారులు వాటిని డీకొని చనిపోవడం జరుగుతుందన్నారు. రోడ్లపై ధాన్యం పోయవద్దని పోలీస్ అధికారులు సిబ్బంది కూడా రైతులకు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు రైతులు ప్రజలు సహకరించాలని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటింగ్ శాతం పెంచడంలో కృషిచేసిన మీడియా ప్రతినిధులకు అవార్డులు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

హైదరాబాద్,నవంబర్07(వుదయం ప్రతినిధి): 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించడంలో మీడియా నిర్వహించిన పాత్ర గుర్తించి అవార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 సంవత్సరం ఎన్నికలలో కోటింగ్ శాతాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ టెలివిజన్ మీడియా, ఎలక్ట్రానిక్ రేడియో మీడియా, ఆన్లైన్ (ఇంటర్నెట్) సోషల్ మీడియా ప్రతినిధులకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని సంస్థలు, ప్రతినిధులు తాము చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, శిబిరాల పూర్తి వివరాలతో నామినేషన్లు సమర్పించాలని, ఈనెల 25వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

# కొడుకు చేసిన పనికి తల్లిని ఎత్తుకెళ్లారు..?

కరీంనగర్, నవంబర్ 7(ఎ.ఎం.ఎస్): కూలి పనుల కోసం మనుషులను పంపిస్తానని చెప్పి, లక్ష రూపాయల వరకు తీసుకొని కూలీలను పంపకపోవడంతో మహారాష్ట్రకు చెందిన 8మంది గుర్తుతెలియని వ్యక్తులు మేస్త్రి ఇంటికి వచ్చి అతని తల్లిని కిడ్నాప్ చేసిన సంఘన జిల్లాలో చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజ గ్రామానికి ఒరిస్సా నుండి కూలి పనిచేయడానికి వచ్చిన శ్రీనివాస్, కుటుంబ సభ్యులు మహారాష్ట్ర చెందిన లాలూ దివాకర్ అనే వ్యక్తి బలవంతంగా ఇంటి నుండి తీసుకెళ్లాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఉమా ఉన్నారు.

# టీచర్లు సమయపాలన పాటించాలి.

## ఎంఈఓ సునీత.

బెజ్జూర్ నవంబర్ 7 (వుదయం ప్రతినిధి) బెజ్జూరు మండలంలోని మర్దిడి ప్రభుత్వ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి శ్రీమతి సునీత మేడం గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం ద్వారా విద్యార్థుల హజారు నమోదు చేయాలన్నారు. టీచర్లు ప్రభుత్వ నిబంధన మేరకు సమయపాలన పాటించి సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలన్నారు. పూర్తి స్థాయిలో విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యాల చూడాలన్నారు. ఆమె వెంట పి అర్ పి శ్రీనివాస్ తదితరులున్నారు.

# నిరుద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## -ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) నిరుద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి తెలిపారు కోరుట్ల పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ఎమ్మెల్సీ ఓటరు నమోదు గతంలో కంటే ఎక్కువగా నమోదు అయినట్లు తెలిపారు గతంలో 1 లక్షా 97 వేలు ఉంటే ప్రస్తుతం 3 లక్షల 20 వేలకు పెరిగిందన్నారు గతంలో కంటే ఈసారి 1 లక్ష 23 వేల ఓటర్లు అధికంగా పెరిగారన్నారు ఓటర్లుగా నమోదైన నూతన ఓటర్లకు నూతన ఓటర్లను నమోదు చేయడానికి కృషి చేసిన అధికారులకు పట్టభద్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు పట్టభద్రుల ఓటరు నమోదు గడువు పొడిగించాలని ఎన్నికల కమిషన్ ను కోరినప్పటికీ గడువు పెంచలేదని తెలిపారు ఇంకా ఓటరు నమోదు చేసుకోని పట్టభద్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నవంబర్ 23 నుండి మరో విడతలో ఓటరు నమోదుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించినట్లు తెలిపారు ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే నిరుద్యోగ ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుల సంక్షేమానికై కృషి చేస్తానని తెలిపారు ప్రైవేటు విద్యాసంస్థ యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్ మెంట్ రాక నానా అగచాట్లు పడుతున్నారని సత్వరమే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు వచ్చే సంవత్సరం నుంచి ప్రతీ 03 నెలలకు ఒకసారి రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని తెలిపారు ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రతకై కృషి చేస్తానన్నారు రెగ్యులర్ ఎంప్లాయిస్ కు పెండింగ్ లో ఉన్న డీఏ విడుదల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి డీఏ విడుదల అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తానన్నారు ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న (హెచ్ బిటీ) ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రైవేటు విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇప్పిస్తానన్నారు ప్రైవేటు టీచర్లకు కనీస వేతనాలు అందేలా చూస్తామని పేర్కొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దుంపేట గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు తోట లింగం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు దుంపెట మాజీ ఎంపీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ వేణుగోపాల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫీక్ మాజీ ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్ తోట శాంతాకర్ మద్ద కిషన్ రెడ్డి తీగల మధు సైదు గంగ నర్సయ్య తోట ప్రకాష్ తోట రాజేశం జలంధర్ గౌడ్ తోట ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద విద్యార్థి పై చదువుల కోసం కాంగ్రెస్ నేతల ఆర్థిక సహాయం...



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలంలోని కాచారం గ్రామానికి చెందిన న్యాత నర్సయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి ఆయన కుమార్తె న్యాత అక్షయ విద్యార్థి దశలోనే తన తల్లిని కోల్పోయి ఇంటి బరువు బాధ్యతలు ఓవైపు చదువుపై ఉన్న మక్కువతో పాఠశాలలో ఎం పి హెచ్ డబ్ల్యు (ఎఫ్) లో ఉత్తీర్ణత సాధించింది తండ్రి వ్యవసాయ కూలిగా పనిచేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు పేద కుటుంబం కావడంతో పై చదువులు చదవడానికి ఆర్థిక స్తోమత లేని కారణంగా చదువుకోవడం భారంగా మారింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి 6 వేల రూపాయలు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి 5 వేల రూపాయలు మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేష్ 5 వేల రూపాయలు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ 5000 రూపాయలు పేద విద్యార్థిని అక్షయ చదువుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు అలాగే ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం పక్షణ అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అక్షయ కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటామని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నరేష్ రెడ్డి తో పాటు రమేష్ రెడ్డి తేలు నరేష్ చేపూరి నాగరాజ్ స్థానిక తాజా మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశెట్టి గంగాధర్ రెడ్డి అనుదీప్ సయ్యద్ నాజర్ మాజీ సర్పంచ్ జలంధర్ అజయ్ హరీష్ రాజేందర్ రాజేష్ అరుణ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికులకు



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ లో పనిచేసే ఆరుగురు కార్మికులు గురువారం ఉదయం ప్రమాదానికి గురయ్యారు పట్టణంలోని పాత బస్టాండ్ లో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ట్రాక్టర్లు బోధన్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది ఈ ప్రమాదంలో కోరుట్ల మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్గ సానిటేషన్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన ఆరుగురిని మొదట స్థానిక ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యుల సిఫార్సు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అయితే ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో మున్సిపల్ కార్మికులు ప్రాణాపాస్థితి నుంచి బయటపడ్డారు సంబంధించిన సమాచారం అందుకున్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి గాయపడిన మున్సిపల్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు గాయపడ్డ మున్సిపల్ కార్మికులను కమిషనర్ బట్టు తిరుపతి స్వయంగా పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుతం చికిత్స పొందుతున్న కార్మికులు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల ద్వారా తెలిసింది

# స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థినికి కాంస్య పథకం...



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) ఇటీవల రంగారెడ్డి లో రెండవ తేదీ నుండి 4వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలో కోరుట్ల పట్టణ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థి శంకు రిషికేష్ అండర్-60 కేజీ విభాగంలో వివిధ కేటగిరీలో 10 జిల్లాలతో హోరాహోరీగా పోటీపడి కుమ్మితే విభాగంలో కాంస్య పతకం సాధించారు ఈ పథకం సంగారెడ్డి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ సెక్రటరీ అమూల్య సతీష్ ల చేతుల మీదుగా అందుకున్నారు కోరుట్ల పట్టణానికి చెందిన రిషికేష్ గెలుపొందిన సందర్భంగా ఓకినోవా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ కోచ్ అల్లే రమేష్ ని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రేణుక పిఈటి ప్రవీణ్ పాఠశాల యాజమాన్యం అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి...

## -32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ వార్డు ప్రజలను కోరారు గురువారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ ల ఆదేశాల మేరకు వార్డులో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూసేందుకు ఈ సర్వే చేపడుతున్నారన్నారు ప్రభుత్వ పథకాలు పొందని వారు పొందే వారిని గుర్తించడం ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ సర్వేలో అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు తెలపాలని వార్డు ప్రజలను కోరారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు ఇల్లు లేని పేదలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ ఆర్పి అంగన్వాడీ టీచర్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత కృషి చేస్తా...

-ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తా...
-పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే రాజకీయాల్లోకి...
-సేవ చేయడం కోసం వచ్చాను ఒకసారి ఆశీర్వదించండి...
-పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం...



కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్ల ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తానని అలాగే ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న ఒకేషనల్ అధ్యాపకుల సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు గురువారం జగిత్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు జగిత్యాల కోరుట్ల పట్టణాల్లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు హై స్కూల్ లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఉర్దూ ఇంగ్లీష్ మీడియంలకు సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులను నరేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం వారికి విస్తృతంగా సేవలు అందించడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు సంపాదించడానికి కాదు సేవ చేయడానికే ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానన్నారు నిరుద్యోగులు పట్టభద్రుల పక్షాన శాసనమండలిలో గళం వినిపించడానికి ఈసారి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉన్నత భవిష్యత్తును అందించామన్నారు ఇప్పుడు నిరుద్యోగులు పట్టభద్రులకు అండగా ఉండడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలిపారు నిరుద్యోగులు పట్టభద్రుల సమస్యల పట్ల శాసనమండలిలో ఇంతవరకు సమగ్రమైన చర్చ జరగలేదని వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న నేను వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఎంతొ మందికి సహాయం చేస్తు తొడుగా ఉంటూ ముందుకు వెళుతున్నానని ఆస్తులను కాపాడుకోవడానికి సంపాదించుకొవడం కొసం రావడం లేదని సేవ చేయడానికే మాత్రమే వస్తున్నానని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని గుర్తు చేశారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు ఇదివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు కూడా ఓటు హక్కు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు ఏవైనా సవరణలు ఉంటే సరిదిద్దుకోవాలని కోరారు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు పట్టుభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా ముగించిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు అతి తక్కువ సమయంలో నిరంతరం శ్రమిస్తూ ఓటరు నమోదులో చురుకుగా పాల్గొని 1 లక్ష 23 వేల సభ్యత్వం కు కృషి చేసిన టీం వివిఆర్ సభ్యులను అభినందించారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ...

## -జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

కోరుట్ల నవంబర్ 07 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో గోధూర్ గ్రామంలో ప్యాక్స్ సెంటర్ మెట్ పల్లి మండలంలోని ఆత్మా నగర్ గ్రామంలో ఐకెపి సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని కలెక్టర్ పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు



ఈకార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ ఎమ్మార్వో ఎంపీడివో జిల్లా పౌర సరపరాల అధికారి జితేందర్ రెడ్డి జిల్లా మేనేజర్ పౌర సరఫరాల అధికారి జితేందర్ డిఆర్డిఓ రఘు వరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

